టీక॥ [ఆహో + సమ] ఆహా కృతీ, ఆశ్చర్యము నుచేసెటి, ~~చపలావిలాసము~~, చపల, మెఱుపుల యొక్క, విలాసము, ప్రకాశము గలిగినటువంటిదిన్ని, అఖిలప్రాణిశ్రుతివ్యగ్రగర్జాహంభావసమగ్రము, అఖిల, సమస్తమైన, ప్రాణా, శరీరులయొక్క, శ్రుతి, [చెవులకు] ~~శ్రోత్రాలకు~~, వ్యగ్ర, [వినగూడని] ~~[illegible]~~, గర్జ, ఉరుము దమ్ముందు, అహంభావ, నేను అనే అహంకారము ~~[illegible]~~ [కల] సమగ్రము, సంపూర్ణమైనది గలిగినటువంటిదిన్ని, ఉగ్రరయనదద్వంబూంభితాంభోనిధివ్యూహంబు, ఉగ్ర, తీవ్రమైన, రయ, వేగము గలిగిన, నదద్వంబు, నదులచేతను, ఉంభిత, నిండబడ్డటువంటి, అంభోనిధివ్యూహంబు, సముద్రములు గలిగినటువంటిదిన్ని, ఆహతకాననజ్వలనము, ఆహత, చల్లార్పబడ్డటువంటి, కాననజ్వలనము, దావాగ్నికలిగినటువంటిదై, అహో, ఆశ్చర్యము, మింటితోడ్రేలన్, ఆకాశముతో, త్రేలచి లంబితమైనట్లుగా, కాలాహిం గట్టినబాట్ల్వనన్, కృష్ణసర్పము నుబంధించినట్లుగా, అచ్చేకటిన్, ఆగాఁడాంధకారమందు, ఘోరాంధకారము, ఘోర, భయంకరమైన, అంధకారము, ధారాసంపాతము, కురిసెన్, వర్షించెను, ఉ, వానకురిసె ననుట॥

౧౦౩ క॥ అలజడియు లజడిచేతం । గలిగి మహాశశము దీర్ఘకర్ణుండను వాఁ
డలఘు కపింజల కౌంటర । నిలయంబున సంఘులూఁది నెమ్మది నుండెన్॥

టీక॥ అలజడిన్ = ఆగాప్పాన యుండు. అలజడిచేతన్ = భీతిచేతను, కలిగి, వ్యాకులపడి. దీర్ఘకర్ణుండను వాఁడు = దీర్ఘకర్ణుండనేటి పేరు గలిగిన మహాశశము గొప్ప కుందేలు. అలఘు కపింజల కౌంటర నిలయంబునన్ = అలఘు గొప్పనగు వంటి, కపింజల, చిత్రపక్షమనే పక్షి రెమెక్క, కౌంటర నిలయంబునన్ = తొఱ్ఱయనే గృహమందు. సంఘులూఁది = కాళ్లూని, అనగా నిలవబడి, నెమ్మదినుండెను = చింతలేక నివసించెను॥

౧౦౪ క॥ జడిసెన్నదాననేనుం । దడిసితి నాలాగునెంతెంత తడపున కానే ।
వ్వడి సడలె నడగె నురుములు । నిడుమించులు మాసె వెలుగు నిలిచెన్
వెలిచెన్॥

టీక॥ ~~జడిసెన్నదాననేను~~ జడిసెన్నదాన = వర్షము బట్టినందున, నేనుం దడిసితిన్ = నేను స్నాత స్నాతనైతి. ఆలాగున్ = అంతలాగు, ఒకింత తడపునకున్ = వురికెంతసేపటికి. ఆనె వ్వడి సడలెన్ = ఆ జడివేగము తగ్గెను. ఉరుములు, గర్జలు. అడఁగెన్ = అణిగెను. నిడుమించులు మాసి = పెను మెఱుపులణాగె. వెలుగు = ప్రకాశము, నిలిచెన్ = ఉండెను. వెలిచెన్ = వాన వెలిచిపోయెను॥

౧౦౫ ఉ॥ ఒక్కన ప్రాంతపక్షణాంకుటి శిఖరంబుల రెక్కలార్చుచున్
కుక్కుటకొంటి మ్రోసె ననగూఁట మిటారుల బుట్టినిల్లుకే
పెక్కినవబ్బు శైలగుహలెల్ల దిశల్ వెలుఁగొందె నిక్కలం
జక్కవజోళ్లు గేరె జలజాతహితుండుదయించె తూర్పునన్॥

టీక॥ ~~ఒక్కన్నప్రాంతపక్షణాంకుటి శిఖరంబుల~~, ఒక్కన్న = చక్కగాను, ప్రాంత = సమీపమందుండెడి, పక్షణాం = ఊరియు పల్లెలయందుండు, కుటి శిఖరంబులన్ = గుడిసెల మీఁదను, రెక్కలార్చుచున్ = పక్షములు విదిలించి కొంచును, కుక్కుటకొంటి మ్రోసెన్ = కోడిగుంపు కూసెను. అనగూఁట మిటారుల = జారకాంతలకు, పుట్టినిల్లు = జన్మగృహమైనట్టి వంటి, కెప్పెక్కినవబ్బు = నల్లనైన మేఘము, శైలగుహల = పర్వత గుహలయందు, దాఁగెను. దిశల్ = దిక్కులు, వెలుఁగొందె = ఒప్పెను. ఇక్కలన్ = గూండ్లలోను, జక్కవజోళ్లు = చక్రవాకమిథునములు, గేరెన్ = సంతసించెను. జలజాతహితుండు = సూర్యుడు, తూర్పునన్ = పూర్వదిక్కునను, ఉదయించెన్ = జనియించెను॥

౧౦౬ క॥ ప్రొలమున నమేతాఁడి కపిం । జలము త్రిమ్మరిలి వచ్చి శశము నివాస ।
స్థలి గనుగొని యదలింపుచు । నలఘుం తరక్రోధ హృదయుఁడై యి
ట్లనియెన్॥

టీక॥ ప్రొలమునన్ = పర్వతాదుల ప్రదేశమందు, మేతాఁడి = మేసి, కపింజలము = చిత్రపక్షమనే పక్షి, అత్తరిన్ = ఆసమయమందు, మరలివచ్చి, తిరిగి రకింతెంచి, శశము = కుందేలి, నివాసస్థలిన్ = ఇంటిలోను, కనుగొని = చూచి, అదలింపుచున్ = నివారింపుచును, అలఘుతరక్రోధ హృదయుఁడై = అలఘుతర = మిక్కిలి అతిశయమైన, క్రోధ = కోపయుక్తమైన, హృదయుఁడై = మనసు కలదై. ఇట్లనియెన్ = ఈచెప్పఁబోవు రీతిని పలికెను.

౧౦౭ శా॥ ఓరోరీ కిన్నెన వెయుండు నీ తగవు వెస్సానెంచెన్ ప్రతీ
రెం వ్యాఘ్రాంకురంబుల్ నివింతయున గృహమందుండెదన్

విచారింతురే. రారాపులకెనెరగాంభ్యనే టికాకనేరం బొంర్చితిం
జాలెనే. రాంతి వెలచ్చటికేని పలవు దప్పుశావారయింతమ్రె న్వ్వ
టికిన్.

తా. శ్రారా] ఆశ్చర్యము. ఏందుకు] ఎక్కడా నున్న. ఈలతన్వు] ఈ ధర్మము. కన్నె
నము] చూడుము. వెసానావెన్] బాగా నెను. వృశె] అబ్బా. ఎవ్వారు] పలా
గంటివారున్న. ఇట్లు] ఈప్రకారము. ~~టురం బుట్టనివింత టురిన్~~] గ్రామ
ములోను. పుట్టనివింత] జనించనియాశ్చర్యము. అన్వగ్రహమందుండన్
విచారింతురే] పరాయియింటను నివసించుట వెంచింతురా. రారాపుల
పోరాటములు. మెరగాంపు] పనికిరావు. ~~నేటికాకనేరంబొంర్చితిన్~~ నే
టికి] ఈప్రొద్దటికి. ఒకనేరంబొంర్చితిన్] ఒకతప్పు సహించితిని. ఓరోరి.
ఓరిఓరి. బావకా] నాచేతమన్నించుదకా. ఎచ్చటికేని] ఎక్కడికైనా. పొందుదప్పు
పోతాపు. పొంపు] పోకుండాపుంటావు. ఇంతమ్రె న్వ్వటికిన్] ఇంతగర్వమెం
దుకు.

౧౦౮ క. ఇది నాయదినాకేశీ! సదనము నీకిందు నిలువజనునెదు
రాత్మా! మదపతనము దిగిపొందే! కదలుము వెమ్మని నదీర్ఘకర్ణుం
డనియెన్.

తా. ~~ఇదినాయది~~ ఇది] ఈస్థలము. నాయది] నాది. నాకేశీసదనము] నా
శ్రీభావనము. నీకిందు నిలువజనునె. నీకు] దీర్ఘకర్ణుడైన నీకు ఇక్కడ ఈయింటియందు.
నిలువజనునె] ఉండదగునా. దురాత్మా] ఓరి దుర్మార్గుడా. మదపత
నము దిగి] మదించుతనము విడిచి. ఎందేకదులుము] ఎక్కడికైనా పోవోయి.

వెమ్మనిన్] ఉత్థానముచేయుమనగాను. దీర్ఘకర్ణుండు] దీర్ఘకర్ణుడనే కుందేలు.
అనియెన్] పలికెను.

౧౦౯ చ. చిరుసులు బల్మి నన్ను వెరపింప దలంచెదె కట్టిపెట్టుమీ
గరువము వెళ్ళుమీ శశశిఖామణి మెందరగూడ దెవ్వరె
వ్వరు వసియించియుండిరది వారిదకానన భూమిజాతమో
టరములనాగి పెట్టెనె యెఱుంబడి పక్షులకు ద్విజ చెప్పుమా.

తా. చిరుసులు బల్మి] పరుషములాడి. నన్ను] శశముయినన్ను. వెరపింపదలం
చెదె] భయపెట్టెదంచినావేమొ. నీగరువము] నీయహంకారము. కట్టిపె
ట్టు] చాలించుము. వెళ్ళి] పిచ్చివాడా. ఈశశశిఖామణి వుందరగూ
డదు] ఈకుందేటిశ్రేష్ఠము దగ్గర సరిపడదు. ఎవ్వరెవ్వరు వసియించియుం
డిరది వారిదే] ఎవరెవరెక్కడెక్కడ వుంటారో ఆచోటు వారిదే. కానన భూ
మి జాత మోటరములను] అరణ్యమందుండే వృక్షముల యొక్క తొఱ్ఱల
యందు. ఓరి ద్విజ] భూదేవి. పక్షులకున్] పులుగులకు. ఎఱుంబడి] సమ్మతించి
నిశ్చయము జేసియున్ని ఆగిపెట్టెనె] ఆటంక పరచియుంచెనా ~~[illegible]~~
అనగా
అడవులలోనుండె చెట్లతొఱ్ఱలలో యెవ్వరెవ్వరెక్కడెక్కడ నున్నారో
ఆయాతావులు వారివారివేనని భూదేవి నిశ్చయము జేసి ఆగించిన
దా యేమి. అంటె అడవి చెట్ల తొఱ్ఱలలో టనికి ఒకరిదని నిశ్చయము
లేదని భావము.

౧౧౦ క. చెరువులు బావులు గృహములు! తరువులు వృత్తులు న

సారతముగా చినయూ । వరుల యవి యనుచు మనువు ప్రోత్తర
మొసగడె తొల్లి దేవతా సంహతికిన్॥

టీక॥ చెరువులు] తటాకములు; బావులు] కూపములు; గృహములు] యిండ్లు; తరువులు] వృక్షములు; వృత్తులు] మిరాసులు; అసారతము] తీయకుండా; కొంచి... రక్షించిన; ఆవరుల యవి యనుచున్] ఆమనుష్యులవే అంటు స్పష్టముగను; మనువు] మనుచక్రవర్తి; తొల్లి] పూర్వకాలమందు; దేవతా సంహతికిన్] దేవసమూహమునకు; ఉత్తరమొసగడె] చెప్పలేదా; అనగా, చెరువులు, బావులు, యిండ్లు, చెట్లు, మిరాసులు, రామెవ్వరువేసి వాటి చూపెట్టుకొంటూరో, అవి, వారివే కాక పరులవిగా నేరవని మనువు దేవతలతో చెప్పెడా, తొల్లి, కాగా అవివ్రేకటిగా నికొంటర. గృహారనకు నాది అనే నియమము లేదని భావము॥

౧౧౧ క॥ బలవంతుడైన ధరణీ । తలభర్తకు బోలు నిట్టు తగు వక
టికటా । పులుగుల కుంకుం దెల్లను । పలుకులు వేయేల చెల్లు
బడి గాదు సుమీ॥

టీక॥ బలవంతుడైన ధరణీతలభర్తకున్] బలవంతుడైన, సైన్యాది సమగ్రత గలిగిన, ధరణీతలభర్తకు, భూమినేలే రాజునకు; ఇట్టి తగువు] ఇటువంటి వ్యాజ్యము; పొలుకు] తగునా; అకటకటా] అయ్యయ్యో; పులుగులకుం గుందెల్లకున్] పక్షులకును శశములకును; పలుకులు వేయేల] సహస్రోక్తులెందుకు; చెల్లుబడి గాదు సుమీ] తగదుసుమీ॥

౧౧౨ క॥ జగతీరుహ వివరము నకు । ఖగనాథా నీకు వేదకారణమేమి ।
తెగి పోరక నీకు నాకును । తగు వెక్కడికేని యరుగుదము రమ్మనుడున్॥

టీక॥ జగతీరుహ వివరమునకున్] చెట్టుతొఱ్ఱకు; ఖగనాథా] పక్షిరాజా; నీకు వేదకారణమేమి, నీకు దీనికి నిమిత్తమేమి; తెగిపోరక నీకునాకును తగువు; తెగి] సాహసము చేసి; పోరక] కలహించేటందుకు; నీకునాకును తగువు] నీకున్నూ నాకున్నూ వ్యాజ్యమున్నది; ఎక్కడికేని యరుగుదము] ఎవరి దగ్గరికైనా పోదాము; రమ్మనుడున్] రా అనగా నున్॥

వ॥ మదియు మైత్రి వంజులంబు కపింజలం బిట్లని యె ~~ప్పెడా~~ ఇది సులభము॥

౧౧౩ క॥ ఒప్పితినిటు తగ వెవ్వరు । జెప్పెద రరుగింపు మతని చేరగనేద
లే । కిప్పుడయరుగుదమ నవుడు । కప్పిన తమకమున నదె దీర్ఘక
ర్ణుండనియెన్॥

టీక॥ ఒప్పితిన్] తగువునకు పోదామన్న మాట సమ్మతించితిని; ఇటు] ఇక్కడ; తగవెవ్వరు జెప్పెదరు] న్యాయమెవ్వరు వచించేరు; అరుగింపుము] తెలియజెప్పుము; ఎద్దిలేక] తడవుచేయక; అతని చేరగన్] ఆతగవరినొప్పందునట్లుగా; ఇప్పుడయరుగుదుము] ఈక్షణమందే పోదాము; అనవుడున్] అట్లా చెప్పగా విని; కప్పిన తమకమునన్] ముంచుకొనిన ఉండనతొందరతో; దీర్ఘకర్ణుండనియెన్] దీర్ఘకర్ణుడనే కుందేలు పలికెను॥

౧౧౪ సీ॥ తపనజాంతటమున నదిక ర్ణుడను మహా । వృద్ధమార్జాలం
బు విహ్వతి సల్పు నదిరుద్రచాంద్రాయణాదికార్యంబులాద

సుప్రసన్నముజేసుకొని విరోధిషడ్వర్గము దెగించి శాంతివర్తిల్లు

బహువ్యవహారదర్శనయాంబురాశియై దనేర్చుమనచిక్కు

వదలింపవె మజ్జాలి ద్రవ్వక నిమిషంబు తడయకటకున్॥

౧౧౫ తే॥ ప్రాంచదమందమారుతోద్ధూతమైన నిప్రభూతోద్ధంచిశశ

వమ్మహాకపింజలమ్ముదోంకొని చనుచుండె లంఘనముల

తలలుబడుచుండెనేగు పాదములు గావె॥

టీక॥ తపనజాతటమునన్ — తపన, సూర్యునివల్లను, జా, పుట్టినట్టి కాళిందియొక్క తటమునను, ~~ఉన్నట్టి~~ నెట్టుకొన దధికర్ణుడనున్ — దధికర్ణుడనేటి మహావృద్ధమార్జాలంబున్ — మహావృద్ధ, మిక్కిలి ముసలితనముగలిగినటువంటి, మార్జాలంబు, పిల్లిని, విహృతిసల్పన్ — సంచారముచేయుచుండున్; అది — ఆమార్జాలము, కృచ్ఛ్రచాంద్రాయణాది కార్యంబులన్ —

కార్యంబుల ప్రతిప్రయోజన

ములవల్ల, తనువున్ — దేహమునున్, సన్నముజేసుకొని — కృశింపజేసికొని, విరోధిషడ్వర్గమున్ — విరోధి, శత్రువులైనటువంటి, షడ్వర్గము, కామ, క్రోధ, లోభ, మోహ, మద, మాత్సర్యములనారింటిని, అణగించి — జయించి, శాంతి — ఓర్పుగుణముగలిగి, వర్తిల్లుచుండునున్, బహువ్యవహారదర్శి — బహు, అనేకములైనటువంటి, వ్యవహార, పంచాయతీకార్యములను, దర్శి, చూచినది, దయాంబురాశి — దయ, వినీతిభావముల యందు, అంబురాశి, సముద్రునివంటిది (గనుక), అది — ఆమార్జాలము

మనచిక్కు వదలింపన్ — మనయొద్దరి సంకటము పోజేసేటందుకున్, నేర్చున్ — ఎరుగునట్టి, పెనన్ — చెప్పినటువంటి, జాలి — విచారము, ద్రవ్వక — చేయక, నిమిషంబు — కనురెప్పపాటు, తడయక — ఆలస్యముచేయక, అటకున్ — ఆమార్జాలసమీపమునకున్, పోదము — చనుదెంతము, ఈవాదము — మనయొద్దరివ్యవహారమున్, అరదబోంకన్ — చెడిపోయినదై, పోవక — పోతేమిటట్లుగానున్, అని — ఈప్రకారముగా, ప్రబోధించి — తెల్పి తెలియజెప్పి, శశము — ఆకుందేలు, మహాకపింజలమున్ — చిత్రపక్షమనే పక్షిని, దోడుకొని — తోడుకొని, చనుచుండె లంఘనమున్ — త్వరగా పోతూవుండెను, పాదములు — కాళ్లు, తలలుపడుచుండెన్ — శిరసునలుపడినవపస్థలానికి॥

౧౧౬ క॥ పనుకపింజలు జిరమైత్రినిధి విడనాడదివకవృక్షలతాగ్ర।
స్థాని వీడనాడియిప్పుడెంతే నెవ్వడిగూడివోయితెంజవికానన్॥

టీక॥ ఏనున్ — నేను, చిరమైత్రీనిధిన్ — చిర, బహుకాలమునాటినుంచి, మైత్రి, స్నేహముండు, నిధి, ~~నిలయ~~ గనియైన, కపింజలున్ — చిత్రపక్షమనే పక్షిని, విడనాడదివకన్ — వదలిపెట్టగూడక, వృక్షలతాగ్రస్థాని — వృక్షలత, తీగెలతోగూడినచెట్టుయొక్క, అగ్రస్థాని — ఉపరిప్రదేశమును, విడనాడి — వదలిపెట్టి, ఇప్పుడు — ఈసమయమందు, ఎంతేనెవ్వడెన్ — అతిత్వరగమనముతోడను, చలికానిన్ — స్నేహితుని, కూడి — కలిసి, పోయితిన్ — వెళితిని

౧౧౭ మహాప్రస్థర॥ చనికంటిన్ ప్రాంతకాంతక్షమునిశరవధికశ్లా
ఘ్యసారభ్యసంపదవనజాతప్రాతరోంధాంవనమధుర

మధువ్రతమత్తాళిగీతమ్ జనితశ్రద్ధానిమజ్జజ్జనభవహర

ణోదంచత్కాండదప్రపూతమ్ వినిషక్తబ్రహ్మనిష్ఠద్విజహి

తసికతాన్వితమిదొవ్యతజాతమ్

[తీరాంత+గీతమ్]
టీక॥ ప్రాంతః నదీసమీపమందుండేటి, కాంతః సుందరమైనట్టి వంటి, క్ష్మా

భూమికి, నిరవధికః ఇంత అంత అనగూడక అమితమైనట్టి వంటి

అనగా ప్రమాణరహితమైనది యనుట, శ్లాఘ్య! [కొనియాడదగినటు] [illegible]

[కలిగి] వంటిది, సారభవ పరిమళముల యొక్క సంపత్ విభవము [illegible]

నట్టి వంటి, వనజాతః కమలముల యొక్క ప్రాంతః సమాహాయము కేర

కు [illegible] రోధః తీరమందుండేటి వనః తోంట్టియందలి

మధురః తియ్యనైనట్టి వంటి మధుః తేనె వల్లను, అనగా పుష్పరస

పానము వల్లననుట, వన్యగ్రః అధికముగాను మత్తః మదించినట్టి

వంటి అళిః తుమ్మెదల యొక్క గీతమ్ గానము గలిగినట్టి వంటిది

[జనిత+పూర్ణమ్] జనితః ఉత్పన్నమైనట్టి వంటి, శ్రద్ధా భక్తిచేతను, నిమజ్జత్ స్నానము

చేసినట్టి వంటి, జన సర్వమనుష్యుల యొక్క భవ పాపములను

హరణా పోగొట్టేటటువంటి, ఉచ్చండ అతిశయముగా పైకి రేగుచు

చూ వుండేటటువంటి కాండః ప్రపూతమ్ పవిత్రోదకము గలిగినట్టి

[వినిష+జాతమ్] వంటిది, వినిషక్తః పొందబడినట్టి వంటి బ్రహ్మనిష్ఠపరమాత్మధ్యా

నము గల ద్విజః బ్రాహ్మణులకు హితః యోగ్యమైనట్టి వంటి, సిక

తః ఇసుకతోడను అన్వితః కూడబడినట్టి వంటి [illegible]

ఇదొవ్యతః సాంతన్నివల్లను జాతమ్ ఉత్పన్నమైనదయము నానదినీవ

ని] అకృతికిపోయి కంటిన్] చూస్తిని॥

౧౧౮ తే॥ కనితదంచితమణికిపాలుకావితర్ద్ది చరణాంబుల మొంపి

నిర్గతశ్రమునదైతి కంతపర్యంతపరిమళగ్రాసమందజవన

పవనాభిగమసమాచారకలన॥

టీక॥ కని] చూచి తదంచితమణికిపాలుకావితర్ద్ది] తత్, ఆయమునానదీ

సమీపమందు, అంచితః ఒప్పితమైనట్టి వంటి, మణి [illegible] మణి

రత్నములవావెనే [illegible] వుండేటి పాలుకా, ఇసుకల యొక్క వి

తర్ద్ది, అరుగుమీందను చరణాంబుల్] పాదాలను మొంపి] వుంచి నిర్గ

తశ్రమునదైతి] నిర్గతః పోగొట్టబడ్డట్టి వంటి, శ్రమము దనైతి మార్గ

[కంఠదిఘ్నకలన్] యాసము గలవాడనైనాను, కంతపర్యంతః [illegible]

[illegible] గాంతు మొట్టుకున్న పరిమ

ళ [illegible] వాసనను, గ్రాస భక్షించుటచేతను, మందజవనః తిన్నని త్వర

[నడుపు] [గాలి యొక్క అనగా] గలిగినట్టి వంటి, పవన మలయమారుతము యొక్క అభిగమ

పొందుట యొక్క సమాచార యోగ్యమైనట్టి వంటి, కలన కలితిచే

తను, అనగా శైత్య మాంద్య సౌరభ్యము గలటువంటి వాయువు

నకెదురు నడచుటచేతను, తన మార్గశ్రమ తీరినదనుట॥

౧౧౯ సీ॥ మునికి వెంటిదిగాదె యనువాసరాంతః ఇచర

జీవితము రుతశ్శ్రోత్రలయు నకు నాంటపట్టిదిగాదెయురివధా

గతగోపవేషబృందావర్తి విష్ణువునకు॥ నిష్టమజ్జనగృహంబిదిగాదె

రాసనృత్తశ్రాంతకాంతావతంసములకు॥ హాలహలంబిది

గాదె హలోద్ధతప్రలంబారిలాంగలకేళిహానవమునకు॥

౧౦. తే॥ ప్రతిదినముగ్రోల నిదిగాదె బావిగాదె॥ వృతశకృత్కరిసంద

గోబృందమునకు॥ క్షీరమిందిగాదె దివసకృజ్జలజమునకు॥

నని సంతించితి సంవిధాయమున నయమున॥

టీక॥ (అనుపాన + యోగ్యకర్త) అనుపానర. ప్రతిదినమందున్న ఆచాంత. పానముచేయబడినట్టివంటి

ఇచర. ఆకాశమందుతిరిగే వారియొక్క. జీవిత. ప్రాణములనేటి. పరుల

త. వాయువులుగలిగినటువంటి. కాళీయునకు. కాళీయుడనే సర్పా

నకు॥ ఇది] ఈయము నానది॥ మనికిచెలాటుగాదె] జలంధనస్థలము గా

దా॥ (అరి + విష్ణువునకు) అరి. శత్రువులయొక్క. వధ. నాశనమునకైనటు. ఆగత. వైకుంఠము

నుంచివచ్చినట్టువంటి. గోపవేష. గొల్లవానియొక్క. వేషము గలిగినటువం

టి. బృందావర్తి. బృందారణ్యమందు (సంచరించుచున్న) (క్రీడించు) టువంటి. విష్ణు

వునకు (శ్రీకృష్ణునికి)॥ ఇది] ఈయము నానది॥ ఆటపట్టు] నాట్యరంగ

స్థలము॥ కాదె] కాదా॥ (రాస + సములకు) రాసనృత్తస్త్రీలుపురుషులు కూడామిట్టనతాం

డవము జేసుటవల్లను. శ్రాంత. బడలినట్టువంటి. కాంతావతంసములకు॥

(శ్రేష్ఠులైన) గోపికలకు॥ ఇది] ఈయము నానది॥ ఇష్టమజ్జనగృహం

బు] ఇష్ట. అనుకూలమైనట్టువంటి. మజ్జనగృహంబు. స్నానమందిర

ము॥ గాదె] కాదా॥ (హాలోద్ధత + మునకు) హాల. మద్యపానమువల్లను. ఉద్ధత. మదించినట్టువం

టి. ప్రలంబ. ప్రలంబాసురునికి. అరి. శత్రువుడైన బలరామునియొక్క. లాంగ

ల. ముసలంయనే. కేళి. లీలాహానమునకున్ సర్పమునకు॥ ఇది] ఈయము నానది॥

హాలహలంబు] విషము॥ కాదె] కాదా॥ (వృత + యుక్తకర్త) వృత. పరివేష్టింపబడినట్టువంటి. శ

కృత్కరి. పేడలు గలిగినట్టువంటి. అనగాంజూడ దల్లుకలిగిన (సందగోబృందము

నకు). నంద. నందుడనే గొల్లవానియొక్క. గోబృందమునకున్ ధేనుసమూ

హమునకు॥ (ప్రతిదినముగ్రోల) ప్రతిదినము] (యెన్నటికిన్ని) అనుపానరము స్తన్యక్షీరా

ల] పానముచేసేటందుకు॥ ఇది] ఈయము నానది॥ గాండి బావి] దిగు

డు బావి. అనగా వాపి॥ కాదె] కాదా॥ (దివసకృజ్జలజ + యుక్తకర్త) దివసకృత. సూర్యుడనేటి.

జలజమునకున్ కమలమునకు॥ ఇది] ఈయము నానది॥ క్షీర (ద్రవము)

తే॥ కాదె] కాదా॥ అని] ఈప్రకారముగా॥ సంవిధాయమున] హృదం

తరమందు॥ నయము] సంతసించినదిని॥ సంతసించితి] స్తోత్రముచేస్తిని॥

౧౧ సీ॥ ఆచటకపింజలమావృద్ధమార్జారపతిజూచిచిత్తంబుపల్ల

టిలగ॥ నెదిరయగూడకదీర్ఘకర్ణజూచినిజాల॥ తగవరియనిద

నిశాగదితీవ్ర॥ కసుటిలమాన నసుదతి క్షుద్రుండుకేవల॥ జరరప్రా

రకుడుమార్జారజాతి॥ బదిదుండు దునినమ్మదితెరంగెయ్యది॥

రెయొద్దికిజనచిత్తమెప్పుడైనదు॥

౧౨ తే॥ తగవ్రుదండ్వమె రుంగు నీతగవుబట్టి ప్రాణమేటకిటెకతేరబా

పికైనగా ధర్మము నకెండుకతడేకే గుడము దురాత్మ పిలుగుడు మనసు

టయెనె నవిరయ వృదటశశము॥

టీక. అచట — ఆయమునాతీరమందు; కపింజలము — చిత్రపక్షమనే పక్షి; ఆవృద్ధమార్జారపతిఁ జూచి — ఆముసలిపిల్లిని గనుఁగొని; చిత్రంబు పల్లటిలఁగ — వఁడు మనసు తల్లడిలఁగ; కదియఁ గూడక — దానితోఁ గవియ యుద్ధము గాఁక; దీర్ఘకర్ణుని జూచి — దీర్ఘకర్ణుఁడనే కుందేటిని గనుఁగొని; నిజాలతగవరియని — నియదార్థన్యాయవాదియని; నీవిన్న — ఈపిల్లిని; ఈవృ — నీవు; పొంగడితి — నుతించితివి; కుటిలమానసుఁడు — కపటహృదయుఁడు; అతిక్షుద్రుఁడు — బహుద్రోహి; కేవలజఠరప్రారకుఁడు — ~~[struck]~~ మిక్కిలి తనకడుపునిండించుకొనేవాఁడు; మార్జారజాతి — ~~[struck]~~ పిల్లులమందు పుట్టినవాఁడు; చెడిదుండుఁడు — ~~[struck]~~ గసువాఁడు; విని — ఈపిల్లిని; నమ్మెదితెరంగెయ్యది — విశ్వసించే విధమెట్లు; బద్దికి జక్కడ — దగ్గరికి చేరు పుట; చిత్రమెయ్యపుకెనఁడు — మనసును సమ్మతింపదు; తగువుదయన్నెంతంగర — వాన్యజ్యము దేవుఁడు తెలియఁగ; ఈతగవు బట్టి — ఈవాన్యజ్యము చెప్పుకెని; ప్రాణము — జీవము; తెకతేరబాపికెనస్స — ఊరకవేగాఁట్లు కనే దవేంట; ~~[struck]~~ ధర్మము నకన్న — న్యాయము నకు; టంకుకడకేగుదము — మరిరెముకచోంటికి పోదాము; దురాత్మ — బెరిదుష్టబుద్ధి; మగుఁడు మనుటంయుక్త — తిరుగుమనఁగా; కనవి — మొపించి; అమ్మదపుశశము — ఆమదించుకుందేలు.

౧౧౩ చ. పలికె కపింజలంబు నరకపాంరకృపానిధి దీర్ఘదర్శి కే
వలపరిశుద్ధహార్త జనవత్సలుఁ డుత్తముఁ డిచ్చబిడాలభూ
తలపతి యిట్టి ధర్మపరతంత్రుఁ డునమ్మినవారి జంపగా

దలచునె యేమి బుద్ధిపతత్రిప సంశయమొప్ప దిరమెన్నఁడన్.

టీక. కపింజలంబు నకన్న — చిత్రపక్షము నుగూర్చి; పలికె — వచించెను; అపారకృపానిధి — అపార ~~[struck]~~ తుదలేని కృపాదయకు నిధి స్థానము; దీర్ఘదర్శి — విద్వాంసుఁడు అనఁగా దీర్ఘదృష్టిగలవాఁడనుట; కేవల ~~[struck]~~ పరిశుద్ధుఁడు — మిక్కిలి స్వచ్ఛమైనహృదయము గలవాఁడు; ఆర్తజనవత్సలుఁడు — పీడితులయి నమనుష్యులయందు ప్రీతిగలవాఁడు; ఉత్తముఁడు — మంచివాఁడు; ఇచ్చబిడాలభూతలపతి — ఈమార్జాలరాజు; ఇట్టి ధర్మపరతంత్రుఁడు — ఇటువంటి న్యాయపరాధీనుఁడు; నమ్మినవారి జంపగాఁ — విశ్వసించినవారిని వధించుటకు; తలచునె — ఎంచునా; ఏమి బుద్ధి — ఏమంటివి; పతత్రిపక్షిరాజా; ఇరమెన్నఁడన్ — ఈమార్జాలవిషయమందు సంశయమెప్పుడు సందేహింపతగదు.

౧౧౪ ఉ. ఇన్నియు జెప్పనేమిపని యింకిటనీమది నింత సాధ్వసం
బున్న బిడాలముఖ్యునకడకేఁగుట యిద్దఱమేగి సర్వము
న్విన్నవ నేష విన్నపము సేయుదమూరకవత్తువంచు మ
న్నిన్నను గానవే కపికు చేకులు సేయుఖగంబు భీతమై.

టీక. ఇన్నియు జెప్ప — ఇన్నిమాటలాడుటకు; ఏమిపని — ఏమికార్యము; ఇంక — ఇతఃపరము నన్ను; ఇట — ఈమార్జాలరాజువల్ల; సాధ్వసంబున్న — భయము న్నట్లాయెనా; బిడాలముఖ్యునకడకేగి — మార్జాలరాజు సమీపమునకు; బక్కటక — పేకకాలమందు; ఇద్దఱమేగి — ఉభయులంపోయి

~~సర్వము జ్ఞానము నిష్ఫలమగునేయాయను~~। సర్వమున్ విచ్ఛిన్నపని అంతానున్ అ
జ్ఞానము నిష్ఫలం నిండు బుద్ధిని విన్నపము సేయు విధము విజ్ఞాపన సేతాము యీరక
వత్త్రవం చున్ తూష్ణీం భూతుడవు గాండయ తెంతు వని మన్మిన్న గానక కిండు
విూడు వెళియుక పిరు బీకులు జేయు ప్రరుపులా డగాంఖ గంబు కపిం
జలము నీటిలోవెలి ధరియుపడినదిరెట్టు॥

౨౫ వృ॥ యాంగపదాబ్ధి యూనంబున శశకపింజలంబులు డాయం
బోవుచుండెనప్పుడారెంటికి ప్రత్యయం బాపాదించుటకుంగా
దధికర్ణుండు ధర్మవాక్యంబులుచ్చరింపం దొడంగె॥

టీక॥ యాంగపదాబ్ధి యూనంబున కుంపటి ~~[illegible]~~ పుటపటికలు శశకపిం
జలంబులు కుందేలును చిత్రపక్షమును గాయం బోవుచుండె దగ్గరి
కి వచుచుండెనను అప్పుడారెంటికి ఆ సమయమందు శశకపింజములకు భయములకున్ ప్రత్యయం బాపాదించుటకున్ నమ్మిక పుట్టించేటందుకుగా దధికర్ణుడు దధికర్ణుడనే మార్జాలము ధర్మవాక్యంబులుచ్చరింపందొడంగెను ~~ధర్మ~~ న్యాయశాస్త్రమైన మాటలు జెప్పమొదలుపెట్టెను॥

౨౬ క॥ ధర్మము జెడి తను జెరచున్। ధర్మంబభివృద్ధిబొందితన్ను బ్రతికించున్। ధర్మము శర్మకరంబని। ధర్మంబే మరచు సంతతము తత్వజ్ఞుల్॥

టీక॥ ధర్మము జెడి తను జెరచున్ పుణ్యము చేయకపోతే ఆచేయకపోవడమే తన్ను చెడజేసును ధర్మంబభివృద్ధిబొందిన విధున కర్మము చేసితే ఆచేసిన కర్మమే నానాటికి ~~[illegible]~~ పెరిగి తను బ్రతికించును తన్ను

వృద్ధిబొందించును ధర్మము శర్మకరంబని న్యాయము సుఖకరమని త
త్వజ్ఞులు ధర్మస్వరూపము తెలిసినవారు ధర్మంబే మరచు వేదవిధి
నియుపేక్షింపరు॥

౨౭ చ॥ ఉపగతులైన భజించు తనయుల్ సహజన్ములు కూర్మి పుట్టువుల్
విపులతరైక దుఃఖములు ప్రేగుడుతింతురె రారు వెంబడిన్
నిపుణులకేల తన్మతి నెట్టన దేహి శరీరమూర్జి చ
న్నప్పుడు ను ధర్మమొకృడు సహాయము దాని త్యజింపవచ్చునే॥

టీక॥ ఉపగతులై భజించు తనయుల్ ఉపగతులై సమీపవాసులై భజించు సేవించేటి తనయుల్ కొడుకులున్ సహజన్ములు తోడబుట్టినవాండ్లున్ కూర్మి పుట్టువుల్ స్నేహముగల బంధువులున్ విపులతరైక దుఃఖములన్ విపులతర విస్తారములైనట్టి దుఃఖములనే ఖేదములచేత నున్ ప్రేగుడురు మేలు తెనియుందురు ఇంతిరె ఇంతేకాని వెంబడిన్ కూడా నురారు అరుగుదెంచరు నిపుణులకున్ బుద్ధిమంతులకున్ తన్మతి వారి విూది మోహము పలెందుకు నెట్టన శీఘ్రముగా దేహి జీవుడు శరీరము త్యజించి దేహము విడిచిపో చన్నప్పుడు పోయిన సమయమందు ధర్మమొకృడు సహాయము సుకృతమొక్కటే తోడుగా వచ్చు గాక దానిన్ ఆ ధర్మమును త్యజింపవచ్చునే విడువవచ్చునా అనగా పుత్రసోదర బాంధవాదులు మృతుడైన వానిని విూదబడి యేడుతురేగాక వానితో కూడా నెవ్వరుపో

రు. అని తెలిసి బుద్ధిమంతులైనవారు వారి విూది భ్రాంతి విడిచి తనతో
తోడాం వచ్చే ధర్మమునే ఆశ్రయింతురని భావము॥

౧౨౮ కం॥ పురుషార్థపరునకిహముఁ। బరముఁ గలదంత్రు సత్యపర
తంత్రు సురాసురులర్చింతురు గావున। పరహితసత్యము
లువిడవబడ వెవ్వరికిన్॥

టీక॥ పురుషార్థపరునకు] ధర్మార్థకామమోక్షాసక్తుడైనవానికి। ఇహముఁ పరముఁ గలదంత్రు] విహికము ఆముష్మికము కద్దని పలుకుదురు। సత్యపరతంత్రున్] ~~[illegible]~~ (నిజమైన సత్యవాక్యుగల) వానికి। సురాసురులర్చింతురు] దేవతలు రాక్షసులు పూజింతురు। కావున] కాన। పరహితసత్యములు] పరహిత ప్రధానలోకాధారములైన సత్యములు। ఋతమార్గములు। ఎవ్వరికిన్] ఏమంటి వారికిన్ని। విడువబడవు] వదలఁగూడదు।
వృ। ని। సత్యం తథ్యమృతం సమ్యగిత్యమరః॥

౧౨౯ తే॥ ఆత్మవత్సర్వభూతాని యను పురాణ। వచనమూది బహుప్రా
ణివత్సలుఁడయి। సుఖము దుఃఖము సమముగా జూచుకొనుచు।
దేహిపరలోకచింత వర్తింపవలయు॥

టీక॥ ~~ఆత్మవత్సర్వభూతాని~~ ఆత్మవత్] తనవలనే। సర్వభూతాని] సమస్తజంతువులను। అను] అనే। పురాణవచనమూది] పురాణవాక్యమును బట్టి। బహుప్రాణివత్సలుఁడై] సమస్తచేతనులయందు (ప్రాణీతుచేతనో జన్మీత్యమరః) వత్సలుఁడై] దయగలవాఁడై। సుఖము] శర్మము। దుఃఖము] ఖేదము। సమముగాన్] సరిగాఁ। చూచుకొనుచున్] కనుగొం-

చున్నదేహి] శరీరి। పరలోకచింత] ఆముష్మికవిచారము (ముక్తి) సేయుచు। వర్తింపవలయున్] ఉండవలెను। అనగా సమస్తభూతములను ఆత్మస్వరూపముగా జూచుచును సుఖదుఃఖ (ములరెంటిని) ~~ద్వంద్వములు~~ సమముగాఁ గడుపుచూ పరలోకమందు చింతగలిగి శరీరధారియుండవలెనని భావము॥

౧౩౦ చ॥ సెలవకమైనకంటకము సోఁకినకెంతయుకశోకితంబు పి
చ్చిలితనకెంత నొప్పియగు చెప్పెదిమెండొకటేవిదేహముల్
గలిగినవారికి వ్యథము కాఁతనువేదనలంచునేరిపై
నలుగుటలేకహింసకడయై జనగాఁ జనుసద్వివేకికిన్॥

టీక॥ సెలవకమైనకంటకము సోఁకినన్] సెలవిసి పోకుండాను। అనగా నిబ్బరముగా నిలిచే। మేనన్] శరీరమందు। కంటకము] ముల్లు। సోఁకినన్] తాకినా। కెంతయుకశోకితంబు] కెంతకెంత నెత్తురు। పిచ్చిలి] స్రైలు వెళ్లగా। తనకెంత నొప్పియగు] తనకు ఏమాటి బాధయవునో। చెప్పెదిమెండొకటేమి] పల్కవలసినది మరిఒకటేమి। దేహముల్] శరీరములు। కలిగినవారికి వ్యథము కాఁ] శరీరముగలవాండ్లకెల్లాను ప్రకారమే కదా। తనువేదనలంచున్] శరీరవ్యథలని। ఏరిపై] ఎవరిపై। అలుగుటలేక] కోపము జేసుటలేక। హింసకడయై] బంధనతాడనమారణాదులకు దూరమై। సద్వివేకికిన్] తెలివిగలవానికి। చనగాందగు] పోను
యోగ్యము (గౌరవ) ~~[illegible]~~ అనగా శరీరమందెక్కడనైనా ముల్లు దగిలినె నెత్తురు వెళ్లగా తనకెంత నొప్పి అగునో ఆప్రకారమే కదా। అందరికి నొప్పి అని తెలి

శి. వివేకము గలవాఁడు పరహింసకు దూరముగా పోవలెనని భావము॥

౧౨౫ క॥ అను దధికర్ణుని పలుకులు । విని నిర్ణయవృత్తికెంకువ యెట్లని

గదియుం । జనితనతనవాదము । లను దానికి శశకపింజ

లంబులు జెప్పెన్॥

టీక॥ అను దధికర్ణుని పలుకులు] అను, అనేటి, దధికర్ణుని, దధికర్ణుఁడనే పిల్లి

యొక్క, పలుకులు, మాటల్ని, విని] ఆలకించి, నిర్ణయవృత్తికిన్] తీర్పులేని

వ్యవహారము చేతను, ఎంకువ యెట్లని] సంశయము విడిచి, కదియుం

జని] దగ్గరికి పోయి, తన తనవాదములను] శశకపింజకలహము

ను, అనగా తమ వివాదములను, దానికిన్] ఆమార్జాలమునకు, శశకపిం

జలంబులు జెప్పెన్] కుందేలున్ను చిత్రపక్షమున్ను పలికెనని భావము॥

౧౨౬ సీ॥ చెప్పిన నప్పుడా జీర్ణాతు వారెంటి, కనివారి మాటలు విని వా

దశలు వినము తెగని చాంద్రాయణాది వ్రతంబుల దేహ, మతి

కృశంబొనరించు కతన చెవులు తావక సూక్ష్మశబ్దస్వకృతి

కి చాలిగావుగా పన నిరుగడల నిపుడు శ్రవణావుల తగ

దిసి యెచ్చైస్వనంబున బల్కుఁడీ కృత విూ సుద్దు వెల్ల దెలియస

౧౨౭ తే॥ తగవెమము వంటి వును లకు దగవు దీర్పవే వురుండుంగ

వమువిూరు విశ్వసించి దూరముదెంచి తిరిగాన ద్రోవరా

దు జాగుబనివేదు మాంకను స్థానవేళ॥

టీక॥ చెప్పినన్] అట్లా శశకపింజలములు తమ వృత్తాంతము పల్కగానే, అ

ప్పుడు] ఆసమయమందున్, ఆ జీర్ణాతువు] ఆ ముసలిపిల్లి, ఆరెంటిక

నియెన్] ఆ శశకపింజలములతో పల్కుచున్నది, విూరేమని యెఱుఁగరో, విూ

రేమని పల్కుచున్నారో వినము, మాకు వినరాదు, తెగని] ఎడతెంపిలేన

టువంటి, చాంద్రాయణాది వ్రతంబులన్] నెలదినములవ్రతము మొద

లైనటువంటి వ్రతములచేత, దేహము] శరీరము, అతి కృశంబొనరించు

కతనన్] మిక్కిలి యెండకట్టినందున, చెవులు] శ్రోత్రములు, తావ

క సూక్ష్మశబ్దస్వకృతికిన్] తావక, విూ సంబంధమైన సూ

క్ష్మశబ్దస్వకృతికిన్ తిన్ననిమాటలు గ్రహింపడానకు, పాటిగావు] స

మర్థములుగావు, కావునన్] అటు అన్నందున, ఇరుగడలన్] రెండు

దిక్కుల, ఇపుడు] ఈ తరుణమందు, శ్రవణాంతములు తగ దిసి] చెవులం

టి, ఉచ్చైస్స్వనంబునన్] గొప్పమాటలతో, పృథక్] వేరు వేరుగా, విూ సు

ద్దు వెల్లన్] విూ వృత్తాంతము, తెలియన్] గోచరించునట్లుగా, నన్ పల్కుడు] చెప్పండి, అనగా ఆముసలిపిల్లి, ఆ శశకపింజలములతో

ఆదిమొదలంటే అంటుంది, విూరేమంటూ వున్నారో నాకు వినరాదు, పలనంటె, సర్వకాలము చాంద్రాయణ చరణాది వ్రతకరణముచేత శరీరము

తా యెండిపోయినందున చెవులు వినరావు, విూరిద్దరు రెండు చెవుల దగ్గరవంగి విూ వృత్తాంతములు విస్తరముగా జెప్పితే విని యుత్తరము

చెప్పుతానని తాత్పర్యము॥ మము వంటి మునులకున్] మావంటి మునిశీలురకు, తగవు దీర్పన్] న్యాయపరిష్కారము జేయుట, దగవె] ధ

ర్మము, వేవురుండంగన్] నానామందియుండగా, పంచాయతీవారుండగా ననుట, మమువిూరు విశ్వసించి] మము నమ్మి, దూరముగు

పెంచితిరి। బహుం దవ్వు వచ్చితిరి గాన నక్కనకతేర్రెం వరాందు లేపున్నవారం
డు। జాంగు పనివేడు। అలసనవము గూండ దుః హాం కనుష్ఠానవేళ। మాం కనుష్ఠా
నకాలమైనదిగాన శీఘ్రము గాం జెప్పు మని యర్థము॥

౧౫౪ క॥ అరుదెంద ననికటంబున। కరిగిన దధికళ్లు జింప్రహాంతినా
శెంటిర్। దొరకుమ దబిట్టుకై నికం। ధరవిరిం యంగొరకిబంపితగ
భక్షించెన్॥

టీక॥ అరుదెంద నక్కరమ్మనగా। నికటంబున కన్సవిాపమునకు। అరిగినప్పుడు
యునాడు అధికళ్లు। పిల్లి। అంప్రహంతిన్కా విడెబ్బలచేత। అంటెంటిన్।
అశశకపింజలములను। దొరకుమదబట్టుకైనిని। చిక్కనట్టు గ్రహిం
చుకొని। కంధరవిరియంగొరకి। మెడతెగకరచి। చంపి। వధించి। తగ
భక్షించెన్। బాగా తినెను॥

౧౫౫ సీ॥ క్షుద్రాశ్రయంబు జేసుకొని వచ్చుటకిది। కారణాంబ
ని చెప్పి కాకము ఖిలేఖగముల జూచి ఘూకంబేద పక్షి సామ్రా
జ్యాభిషేక సంరంభమేదః పనిగాని పనిమానుదనతోంపిగా
దిన। ప్పులుగులు చదల పేరెలుగు వెసగ। వెసగన్నదెసలకు
బ్బసలారబరచిన దర్పాంధమద్ద్వాంధంబు గనవి॥

౧౫౬ తే॥ పసుపు జేగురు కరకంచు మిసిమి దేరు। మిట్టకనుగ్రుడ్ల
మినాగురుళ్లు మిడిసిపడగ। కంఠహూంకారములదిశల్
గలగరింప। గర్వదుర్ఘూకముననుకాకములనకని యె॥

టీక॥ క్షుద్రాశ్రయంబు జేసుకొని వచ్చుటకిది కారణాంబు। క్షుద్ర। ఘూ
తకులలముక్క। ఆశ్రయంబు। సవిాపమును। చెయ్చుటకున్। చేరదము
నకున్। వచ్చుటకున్। వ్రుతిమొందదమునకున్। ఇది। ఈ చెప్పినది। కా
రణాంబు। హేతువు। అనిచెప్పి। కాకము। వాయసము। అఖిల
ఖగములు। అఖిల। సమస్తమైన। ఖగములు। పక్షులను। చూ
చి। కని। ఘూకంబేద। గూబ యెక్కడ। పక్షిసామ్రాజ్యాభిషేకసం
రంభమేడ। ఖగరాజ్యమునకు పట్టము గట్టుటకు తొందరయెక్కడ। అనగా పక్షిరాజ్యాభిషేక
మునకు యోగ్యంబతగదని భావము। పనిగాని। పనిమానుదన
తోంపిగాదినప్పులుగులు చదలపేరెలుగు వెసగన్। పనిగాని పని।
కార్యము గానికార్యము। మానుదన్సూ। విండి పం. దసగా। తోంపి।
ఆ పని విడిచి। కూడిన ప్పులుగులు। గుంపు చేరిన పక్షులన్నీ। చదలు। ఆకా
శమందు। పేరెలుగు వెసగన్। గొప్పగా అరచుచుకొంటూ। వెసగన్నదెసలకుబ్బ
సలారబరచిన దర్పాంధమద్ద్వాంధంబు గనవి। వెసన్। శీఘ్రము గాను। క
న్నదెసలకున్। అన్నిదిక్కులకున్। ఉబ్బసలారన్। ఉపాంగుతూ। పరచిన్। పరు
గెత్తినాయిగా। దర్పాంధమును। గర్వముచే తనకన్నుగానని। అద్ద్వాంధంబు। అ
ఘూకము। కనవి। కొంపించి। పసుపు జేగురు కరకంచు మిసిమి దేరు। పచ్చ
గా రెట్టిగా నెకవిధముగు వన్నెగలిగిన। మిట్టకనుగ్రుడ్లు మినాగు
ళ్లు మిడిసిపడగ। దంతురమైన నేత్రగోళములు చెదిరిపతనముగు
చున్నందగా। కంఠహూంకారములు। దిశలకలరింప। కంఠ। గళ
ముందు బుట్టిన। హూంకారములు। హూంకారశబ్దములచేతను।

దిశలు [దిక్కులు] సలకరింపఁగ [ప్రతిధ్వనింపఁగా] సర్వదుర్లోకము నకర్షఁగ
ర్వ, అహంకారము చేతను, దుర్లోకము నకు, దుష్టదృష్టి గలిగినకా
కము నకు [వా] యసము తోఁడు అని యన్యోన్యపలికెను॥

౧౩౨ క॥ ఏమి నిమిత్తము మఱి యిటులా | త్మామతాన్వితకు నైగ్గుఁడ
లచితివే నీకేమి దురితంబెనర్చితి | నేమం అభవద్విరోధి
నే యిది తగవే॥

టీక॥ ఇటువంటి యాత్మా [సరళముగా నిష్కపటహృదయము గల యొంటరి కాకమా
ఏమి నిమిత్తము [ఏమి కారణముగా] మతాన్వితకు [నాయెడ నతిశా
నకు] ఎగ్గు దలచితివి [తప్పు జెప్పితివి] నీకేమి దురితంబెనర్చితి [నే
ను నీకేమి పాపము జేసితిని] ఏమంటివి [ఏమనరాని యీటులు పలికితి
వి] అభవద్విరోధినే [నీకు శత్రువుడనా] ఇది తగవే [నీకీ ప్రకారము జెప్ప
ను ధర్మమా]॥

౧౩౩ క॥ శైలవనవహ్నిశిఖలం | గాలిపోదల్ మొదలుపఱశుగతి
ద్రెవ్వవు మన్నే | పాలములు సత్ప్రియాప్రతి | కూలవచోదగ్ధ
సు దుకైనదెన్నఁటికిన్॥

టీక॥ శైలవనవహ్నిశిఖలన్ [శైల, పర్వత సంబంధమైనటువంటి, వన, అరణ్య సంబంధమైనటువంటి
అగ్ని, వహ్ని, దావాగ్ని యొక్క, శిఖలన్, జ్వాలలచేతను, కాలి] దగ్ధమైనపో
దల్ [నికుంజములు] పోదలు [బ్రతుకును] పఱశుగతి [గొడ్డలిచే
తను] ద్రెవ్వన్ [నఱికినా] పాలములు [చెట్లు పొదలున్] బ్రతుకును సత్ప్రియా

ప్రతికూలవచోదగ్ధము [సత్ప్రియా, సత్పాత్రము నకు, ప్రతికూల, విరో
ధకమైన, వచః, వాక్యము చేతను, దగ్ధము, కాల్పబడినది] ఎన్నఁటికిన్ [ఏ
కాలానికైనను] ఉసురుకొనదు [బ్రతుకదు] అనఁగా దావాగ్నిచేత దగ్ధ
ములైన లతాగృహములకున్ను, పరశుచ్ఛిన్నములైన తరువులకున్ను పు
నర్జీవనము గలదుగాని, అయోగ్యపని కాకుండా చెప్పిన మాటలచేతకా
లిన పనులకెన్నఁటికి జీవనము లేదని భావము॥

౧౩౪ ఉ॥ కుత్సితమేమి కూడు సమకూడిన రాజ్యము వేటు పుచ్చగా
వచ్చిన లాభమేమి మఱువంబడదాం తరువాత నిట్టినీ
యెమ్మెపుపొసఁగతెసౌఖ్యము నన్నుండుదుగాక నిపచ్చిపొలమైన
వ్వెచ్చసుమీ విరోధమె దవేక్ కరటాశిశులాకజాతికిన్॥

టీక॥ కుత్సితము [నికృష్టము, అనఁగా, పరద్రోహము] ఏమి కూడు [ఏమిటి
కియ్యనుము] ~~సమకూడిన రాజ్యము వేటు పుచ్చగా~~ సమకూడిన [అనుకూ
లించిన] రాజ్యము [ప్రభుత్వము] వేటు పుచ్చగాన్ [విఘాతము జేయగా]
వచ్చిన లాభమేమి [ప్రాప్తమైన ఆదాయమేమి] తరువాతన్ [ఇంకమీఁ
దట] ఇట్టి నీ యెమ్మెపుపొసఁగతెన్ [నీవు జేసిన యీ చెడుపని] మఱువంబడదు
[మఱచిపోవఁబడదు] సౌఖ్యము నన్నుండుదుగాక [ఆనందముగా నుండ
వుగానివే] అని పలికి [ఈ తెఱఁగా చెప్పి] పొలమైన [ఘూకము చనియెను]
అవెచ్చసుమీ [ఆపగసుమా] విరోధమె దవేక్ కరటాశిశులాకజా
తికిన్ కాకులకును గూబలకును విరోధము ~~బలపడెను~~ కలిగెను॥

౧౪౦ క॥ స్వామి నివాయసపతి చిర౹ జీవికి నిట్లనియె నతి శీలాహితసం౹
భావన నీకసతదవే౹ లాకేగమె తెలుపుమనిన నతడిట్లనియెన్॥

టీక॥ స్వామినిన్] అనగా స్వామింబోలె౹ వాయసపతి] కాకరాజైన మేఘవర్ణుడు౹ చిరజీవికిన్] ఇట్లనియెన్] ఈలాగున పలికెను౹ నతి శీలా] నతిమంతుడా౹ హితసంభావనకున్] ఇష్టము చెప్పడానకున్౹ ఇకసు] ఇతఃపరము౹ తదవేళా] ఆలస్యమేటికి౹ వేగమె] శీఘ్రముగానే౹ తెలుపుము నిన్న] ఎరుగజెప్పుమనగాను౹ అతడిట్లనియెన్] ఆ చిరజీవి యీరీతిగా పలికెను॥

౧౪౧ వ॥ సంధివిగ్రహంబు విచారణీయంబు ఆసనము బలిష్ఠమయ్యెను పస్థితరిపు స్థానంబగుట నదియును గూడదు౹ యానంబునకు లాంపుచాలదు స్థానత్యాగంబు లాఘవమూలంబు౹ ప్ర
౧౪౨ త్యాసన్న విరోధికులంబభావంబగుట ద్వైధీభావంబు పొసగదు౹ సంశ్రయంబన్నింటికి కర్తవ్యంబు దీనిని శరీరపతన పర్యంతంబు నీకార్యంబునకై పాటుబడగలవాడ॥

టీక॥ సంధివిగ్రహంబు] సమాధానము తోడియుద్ధము౹ పూర్వకమ్ము౹ సమాధానము౹ కలహము౹ విచారణీయంబు] యోచనచేయదగినది౹ ఆసనము] నివాసస్థానము౹ బలిష్ఠమయ్యెన్] దృఢమైనదైనప్పటికిన్౹ ఉపస్థితరిపుస్థానంబగుటన్] సమీపమందు శత్రుస్థలము గలదౌటచే౹ అదియును గూడదు] అది సరిపడదు౹ యానంబునకున్] యుద్ధానకు పోవడానికి౹ లాంపుచాలదు] సైన్యాది బలము సంపూర్ణముగాలేదు౹

స్థానత్యాగంబు] జాగావిడిచిపోవడము౹ లాఘవమూలంబు] చులకదనానికిమొదలు౹ ప్రత్యాసన్నవిరోధికులంబు] ~~...~~ ప్రత్యాసన్న౹ సమీపమందు౹ విరోధికులంబు౹ శత్రుసమూహము౹ అభావంబగుటన్] లేకపోయినందున౹ ద్వైధీభావంబు పొసగదు] భేదము పుట్టించుట పనికిరాదు౹ సంశ్రయంబు] బలవంతునిచే పట్టుట౹ శత్రుసమాశ్రయముచేత కార్యము సాధించుట (సేవయు)౹ అన్నింటికి కర్తవ్యంబు] సర్వమునకు న్నుజేయదగినది౹ దీనిన్] అకర్మింపుమా౹ నాశరీరపతనపర్యంతంబు] నాదేహము పడేపర్యంతము౹ నీకార్యంబునకై] నీపనికై౹ పాటుబడగలవాడన్] కష్టము జెందగలవాడను॥

౧౪౩ క॥ పలువురు కృతవైరులు మతి౹ బలధుర్యులు విమతులున్నపర
కార్యంబుల్ ప్రేలిసిపడుం జెడుదురు ధూర్తులు మేకకుఁ గుక్కఁజేసి
తోలరె విప్రున్॥

టీక॥ పలువురు] బహుమంది౹ కృతవైరులు] కృత౹ చేయబడ్డ౹ వైరులు౹ విరోధము గలవారున్౹ మతిబలధుర్యులు] బుద్ధిసామర్థ్యము గలిగిన౹ విమతులు] మూర్ఖులు౹ ఉన్న] ఉండినప్పటికి౹ పరకార్యంబుల్] అన్యప్రయోజనములు౹ పాలిసిపడుకన్] నశించును౹ చెడున్] భంగమగును౹ ముని] తెల్లి౹ ధూర్తులు] దుష్టులు౹ మేకకున్] మేషమును౹ కుక్కజేసి] శునకముగానెంచి౹ విప్రున్] బ్రాహ్మణుని౹ తోలరె] మేకను విడిచిపోవునట్టు చేయలేదా॥

౧౪౪ క॥ స్వామిని వాయసపతి చిర౹ జీవికి నిట్లనియె నీతి శీలా మేలా

ఈ విధము తేటపడఁజెప్పుమా వినియెదనని యనఁ దనికత్తదిట్లనియెను॥

టీక॥ నావిని| ఆ చిరజీవి చెప్పఁగానే యాలించి వాయసపతి| మేఘవర్ణుఁ
డు; చిరజీవికిట్లనియెను| చిరజీవితో పల్కుచున్నాఁడు; నీతిశీలా| నా
యస్థుఁడా; ఏలాగీ విధము తేటపడ జెప్పుమా వినియెదనని| ఈ వృ
త్తాంతమెట్లనో విశదముగా పలుకుమా యాకర్ణింపుచున్నానని
యడుగగానే; అతనికతదిట్లనియెను| మేఘవర్ణునికి చిరజీవి యూస
కారము పలికెను;॥

౧౪౫ సీ॥ చెనటియాకులపాటుచే నలంగినసాధు, తరులకు చ్చె
సగు నాదరణామూర్తి భీమ తీవ్రాంబకాభీతి స్రుక్కినమ
హా, మధురధర్ముని నెంపివూసన్న వెజ్జు పలభంగమునవూ
టపటు జాతినపైకి వయువకు సత్యానృతి, నిచ్చి నసుదా
తోహాశిను స్మత్తుచందాలురమాధవాఖ్యనధురంధరుల
జేసినప్పునుండుః

౧౪౬ తే॥ కాలగతి చేరుచ్చనలజల్లగలగబడిన| సరసులకు నిర్మల
త్వంబు సంఘటించు| సాధుసంధాయకుండు సాంద్రాత్మ
రంజన| సన్నుతానంతుడవని వసంతుడంత॥

టీక॥ చెనటియాకులపాటుచే| ~~నలంగిన~~ చెనటి, చెడువాడు జ్జేసి
న; ఆకులపాటుచే వ్యాకులత్వముచేతను; నలంగినసాధు| నొగిలినసా
ధు తరులకు| సజ్జనులకు; ఊబొబ్బసగు| సంతోషమిచ్చెడి; ఆదరణా
మూర్తి| ఉపకారశరీరమైనటువంటివాఁడు; అర్థాంతరము చెనటియా

కులపాటుచే| జీర్ణమైన పర్ణములు పడినందున; నలంగిన| చిక్కిన; సాధు
తరులకు| సంబమూలకులకు ~~సద్వృక్షములకు~~; ఊబొబ్బసగు| వికసనమిచ్చిన; ఆదరణా
మూర్తి| అంతఃకరణ గలవాఁడైనటువంటివాఁడు; అనగా దుర్మార్గు
లు కలుగఁబెట్టినదానివలన ~~జేసిన వ్యాకులత్వకరణముచేత~~ ఖిన్నులైన సాధుజనులకు సంతో
షపెట్టిన పరోపకారియున్నవాఁడు వసంతకాలాతిశయమనఁ ఆ
కులు గలచెట్లకు చిగురువిచ్చిన ధర్మాత్ముఁడని యర్థము; భీమ
తీవ్రాంబకాభీతి| భీమ, భయంకరుల యొక్క తీవ్ర, తీక్ష్ణము
లైనవంటి, అంబక, బాణముల వల్లవచ్చిన, భీతి, భయము
చేతను; స్రుక్కిన| కృశించిన; మహామధురధర్ముని| మెప్పించి వసంత మధురధర్ముని| మహావుంచిప్ర
కార్యత్మనియొక్క; నెంపివూటపద్రవము ను; వూన్చు| పోగొట్టిన;
వెజ్జు| వైద్యుఁడైనటువంటివాని; అర్థాంతరము, భీమ, శివుని యొక్క
తీవ్రనేత్రమైనటువంటి, అంబక, సుదర్శనంతి ~~నాయనములు~~ యొక్క; భీతి| భయంకర
జ్వాలచేతను, స్రుక్కిన| దగ్ధుఁడైన, మహామధురధర్ముని, చెరుకువిల్తు
నియొక్క, మన్మధునియొక్కను టపెను పిప్ప క్లేయము ను, వూన్చు, పోగొ
ట్టిన, వెజ్జు, వైద్యుఁడైనటువంటిని, భయంకరుల యొక్క తీవ్రబాణా
ములవల్లపుట్టిన వైరము ~~భయముము~~ చేత స్రుక్కిన ధర్మాత్ముల భీతిని పోగొ
ట్టినవాఁడని, శివుని నేత్రానలదగ్ధుఁడైన మన్మధుని తిరిగి కలిగేట
ట్లు చేసిన విద్యావిశేషవంతుఁడని భావము, వసంతాగమం
బున కామోద్దీపనమైనందున నని తెలియవలెను; ఫలభంగమున న

మాటపట్టుజారినపైకమునకు ఫలభంగమున్నూ పైరుపండనందున. మా
టపట్టుజారిన. గడువుదప్పిన. పైకమునకున్ను రూకలకు. సత్యోవ్యక్తినిచ్చి
న. నిజమైనమాటచెప్పిన. అనగా వచ్చేపయిరులో యిస్తానని మాట
యిచ్చిన. సుదాత్తవదాన్యుడు. అర్థాంతరము. ఫలభంగమున్నూ. ఫ
లకాలాతిక్రమముచేతను. మాటపట్టుజారిన. పలుకులు జెడిన.
పైకమునకున్ను కోకిలగుంపులకు. సత్యోవ్యక్తులిచ్చిన. యథార్థభాష
ణము సగిన. సుదాత్తమంచితావని. అనగా పైరుపండనందున గడువుద
ప్పినరూకలు వచ్చేపైరులో యిస్తానని యథార్థము చెప్పినవదాన్యు
డనిన్ని. గ్రీష్మాంతమున నవిస్వరము పలికే కోకిలలకు యథాప్రకా
రము సుస్వరమిచ్చినదాతని భావము. హాళినున్మత్తచండాలుర. హా
ళిన్. యిచ్చుచేతను. ఉన్మత్తచండాలుర. ఉన్మత్త. అజ్ఞానులైన. చండా
లుర. మాలవాండ్లను. మాంధవాల్యున ధురంధరుల జేసినఘనుండు.
విష్ణుపూజావంతుల జేసినగొప్పవాడు. అర్థాంతరము. ఉన్మత్త
చండాలుర. ఉన్మత్త. ఉమ్మెత్తకుసుమము మందు. చండ. తీవ్రగమనము
లుగల్గినటువంటి. అలుర. తుమ్మెదలనిన్నిచెప్పవచ్చును. ఉన్మత్త.
మదించిన. చండాలుర. తుమ్మెదలను. మాంధవాల్యన ధురంధరుల చేసిన
మధుపానధుర్యుల జేసిన. ఘనుండు. సమర్థుడు. అనగా. ఉన్మత్తు
లైనచండాలుల భగవదర్చనశీలులచేసినవాడనిన్ని. ఉన్మత్తము
లైనతుమ్మెదలను మకరందపానవంతుల జేసినవాడనిన్ని భావము.

~~కాలగతిచేత ఋష్యవలజల్లగలగబడిన.~~ కాలగతిదైవవశముచేతను. పెరుక్ష్
వృద్ధిబొందిన. అలజళ్లి. ఆపదలచేత. కలకబడిన. కష్టపడిన. ~~సరసు~~
~~లకు నిర్మలత్వంబు సంఘటించు సాంఖ్యసంధాయకుండు.~~ సరసులకున్ను
సజ్జనులకు. నిర్మలత్వంబు. నిశ్చింతత్వమును. సంఘటించు. కలగజే
సే. టీ. సౌఖ్యసంధాయకుండు. సుఖము నిచ్చేవాడైన. అర్థాంతరము.
కాలగతి. వర్షాకాలప్రాప్తిచేత. పెరుక్ష్ వృద్ధిబొందిన. అలజళ్లి. అ
ముసురువానలచేతను. కలకబడి. కలుషములైన. సరసులకున్ను కాసా
రములకు. నిర్మలత్వంబు (తేటవనవు) ~~స్వచ్ఛత్వమును~~. సంఘటించు. సంపాదించే
సౌఖ్యసంధాయకుండు. సుఖ(సుఖమునుచేసేవాడు)~~ప్రదాయకుడు~~. అయిన. సన్నుతా
నంతుండు. సన్నుత. స్తవముజేయబడిన. అనంతుడు. హరిగల్గిన. వ
సంతుడు. మధుమాసము. అవని. భూమి యందు. సాక్షాత్కరించె.
ప్రత్యక్షమాయెను. (అనగా) దైవగతిచేత కష్టపడుతూ వుండే సజ్జనులకే ష్ట
ము పోగొట్టి సుఖమిచ్చేవాడనిన్ని. వర్షాకాలమందధికముగాగు
ఱిసెజల్లచేత బురుదైననీళ్లుగల సరస్సులలో నీళ్లుతేర్చేవాడనిన్ని భా
వము॥

౧౪౨ సీ॥ ముక్తపత్రవ్రజమున చీరసడలించి. కళికలస్సులకేలుగల
గజేసి. సోవిసోనితావులపూలదండలుజుట్టి. కదలేనిమ
ధుపాత్వకమునేదల్చి. శిరణాదశిఖులంకారము సరితవుటేఘ
ఇయించి. శివిచక్కెరలూడుమోవినాని. సరవినున్నతఫల

స్తనములు కబళించి, కళదేరు తనువల్లి కౌగిలించి॥

గీత తే॥ కళ్కిరాచిల్క పల్కుల నళ్కుదీర్చి | సురభికర్పూరరజమున
మేనుపైనర్చి | కవితవనలక్ష్మి గాఢరాగమువహించె | మాధ
వుడు హృష్టనిఖిలక్ష్మమాధవుండు॥

టీక॥ ముక్తపత్రశాఖజమున ~~సరసదవించి~~ ముక్తపత్ర, ఆకులు రాల్చుదవ్వటి,
శాఖజమునన్, నెపముచేతనున్, చిరసదవించి] పోకవము దివిడిచి, అనగా సం
భోగేచ్ఛగలకాముకుడు తెలుపులు తనాయుకాంబరాపకర్షణా
ము జేయువలసినదిగనక, వసం~~తము తువ~~కాముకుడు వనలక్ష్మీవస్త్ర
స్థానీయములైన పత్రములు పూర్తైనని భావము, వసంతబుతువ్వరాగా
నే పండుటాకులు రాలెనని తాత్పర్యము, దీనిచేత అంతస్సంభోగా
దివైనవేమోక్షము చెప్పినాడని తెలియవలెను, ~~కళికలన్ పులకలు~~
~~లగజేసి~~, కళికలన్] మొగ్గ~~లనేటి~~లనేటి, పులకలు] రోమాంచములు
కలగజేసి, పుట్టేటట్టొనర్చి, అనగా సంభోగానందముచేత, సాత్వి
కరోమాంచము స్త్రీలకు పుట్టదిగద్దుగనక, సంయోగానందముచే
తవనలక్ష్మికి కలికారూపరోమాంచము పుట్టేటట్టు చేసినాడని భా
వము, ఆకులురాలగానే కోరకములు బుట్టెనని తాత్పర్యము, పో
లిమోనితావుల పూలదండలు జుట్టి, పోలిభోనితావుల] కావలసి
నచోట్లనల్లన్, పూలదండలు], పుష్పమాలికలు, చుట్టి] కలగజేసి, ఉయ
నిన్ని, పొలిమోని] అరిశెలని, తక్కువగాని యనుట, తావుల] వాసన
లుగల, పూలదండలు] పుష్పమాలికలను, చుట్టి] సవరించి, అనగా

పరిపూర్ణహారభూషితకుసుమమాలికానికరములు లుమైపుపై చుట్టినాడ
ని భావము, మొగ్గలల్లా వికసించి పుష్పమాలికలాయెననితాత్పర్యము,
దీనిచేత బాహ్యసంభోగసంభ్రమాంపాదిరౌమైనకేశగ్రహణాము చె
ప్పినాడని తెలియవలెను, కళవేనిమధుసాత్వికములనచేర్చి, కళవేని]
అంతముఁవేని, మధు] మకరందమునేటి, సాత్వికములన్] మనస్సులో
బుట్టె మన్మథసంబంధమైన భావముస్సుచనో వృత్తిజనితభావము
స్సాత్వికము, అందులో మన్మథసంబంధమైనది యెనిమిదివిధ
ములు॥ శ్లో॥ స్తంభః ప్రళయరోమాంచా, స్స్వేదో వైవర్ణ్యవేపథూ
అశ్రువైస్వర్యమిత్యష్టౌ, సాత్వికాః పరికీర్తితాః, అన్నందులో నెక
టియగు స్వేదముతోడను, చేర్చి] పొందజేసి, దీనిచేత పాణిగ్రహణ
జనిత సంతోషాతిశయ భవ సాత్విక స్వేదము చెప్పినాడని తెలి
యవలెను, కుసుములయందు మకరందము పుట్టెనని తాత్పర్య
ము, రణదళిఝంకారమణితము తే~~ఘటియించి~~ రణాత్, ధ్వని
చేస్తూవుండేటి, అళి, తుమ్మెదలయొక్క, ఝంకారం, ఝంకారమనేటి
మణితములు, రతికూజితములు, ఘటించి] కలగజేసి, దీనిచేతసం
భోగశృంగారము చెప్పినాడని తెలియవలెను, మకరందపానము చేస్తూ
హర్షమునతుమ్మెదలు ఝంకారము చేసెననితాత్పర్యము, లేవిచక్కె
రలూరుమోవియాని, లేవి] హాయిగాను, చక్కెరలూరు] తీపులుట్టం
చేటి, మోవియాని] చివురనేటి, అధరరసపానము చేసి, దీనిచేతర
తిసర్వస్వము చెప్పబడినదియని తెలియవలెను, తరులతాగుల్మా

దులు పల్లవితములు లాయెనని భావార్థము. సరవి నున్నత ఫలస్తనము లు
కబళించి. సరవిన్ వరుసగాను. (ఉన్నత ఫలస్తనములు) ఉన్నత, గొప్పవైన, ఫల, పండ్లనెడి, స్తనము
లు, కుచములు కబళించి గ్రహియించి, దీనిచేత రతీ చాపల్యము పొందదక కు
చగ్రహణరూప సంభోగములు జెప్పినాడని తెలియవలెను. వ్య
ప్తాదులు ఫలితములాయెనని భావార్థము. కళదేరు తనువల్లి
కౌగిలించి కళదేరు, షోడశ కళాపరిపూర్ణమైన. తనువల్లి లతా
శరీరమును. కౌగిలించి. ఆలింగనము జేసి. దీనిచేత విదగ్ధకమనే పరి
రంభణము చెప్పబడినదని తెలియవలెను. తీగెలయందు వసంత
గుణము ప్రసరించెనని భావార్థము. కన్నెరా చిల్కపల్కులన్ ఆరు
డు దీర్చి కలికిరా చిల్కపల్కుల వద్దు గున్నెడి శుకభాషితముల
చేతను. అలుకదీర్చి భయము పోగొట్టి. దీనిచేత సప్రౌఢాప్ర
థమ సంభోగ సంభ్రమము చెప్పినాడని తెలియవలెను. చిలి
కలు గూసెనని భావార్థము. సురభికర్పూర రజము నెఱ
పైనచల్లి, సురభి, పరిమళించెడి. కర్పూర రజము నెఱ ఘనసార
పరాగము చేతను. సొంపు నర్చి. అలంకరించి. దీనిచేత అనులేప
నాలంకారము చెప్పినాడని తెలియవలెను. కర్పూరము పండిక్రిం
ద పోదిగా రాలెనని భావార్థము. కలితవనలక్ష్మి [illegible]
[illegible]. కలిత, సంయోగాసక్తురాలైన. వనలక్ష్మి, కాననశ్రీ
యనే శ్రీని. కూడి కలసి హృష్టనిఖిలక్ష్మామాధవుండు. హృష్ట
సంతోషపెట్టబడ్డ ఉంటి. నిఖిలక్ష్మామాధవుండు. సమస్త రాజు

లు గలిగినటువంటి. మాధవుడు. వసంతుడనే శ్రీవిష్ణువు రాగము వహించె
అనురాగము పొందెను. (అనురాగ) కిరపద్యమందు వనలక్ష్మియందు వసంతసమా
వేశమ్ములక్ష్మీదేవియందు (సర్వావిష్ణు) [illegible] సమావేశరూప సంభోగము గాచెప్పి
నాడని తెలియవలెను॥

[illegible] వ॥ మరియు నవ్వసంతంబు కలికాభిరామంబై యుదాహర
ణంబును, శుకసూక్తి సందర్భ గర్భితంబై భాగవతంబును,
కలకంఠకలాప దీపితంబై రాజావరోధంబును, ప్రకాశిత
ప్రవాళంబై సముద్రతీరంబును, సందృష్టశారికాజాలంబై
కీరయంత్రంబునుం బురుడించు నక్కాలంబున॥

టీక॥ మరియు నిత్యాది. ఆ వసంతంబు అప్పుష్పసమయము. కలికాభిరామం
బై. కలికల, మొగ్గల చేతను. అభిరామంబై (ఒప్పులు[illegible]) [illegible] కలికల
లికలచేతను. అభిరామ (సొగసైన) [illegible]. ఉదాహరణంబును, ఉదా
హరణమనేటి ప్రబంధము నున్ను. అనగా వసంతము కలికలు గలిగిన
దియై కలికోత్కలికల ఉదాహరణమనే చాటుప్రబంధమును బో
లినదని భావము. శుకసూక్తి సందర్భ గర్భితంబై. శుక, చిలకల యొ
క్క సూక్తి, సుందర వచనములతోడను. గర్భితంబై, కూడుకున్నదై.
శుకసూక్తి, శుక, వ్యాసపుత్రులైన శుకాచార్యుల యొక్క సూక్తి, మం
చి వాక్యములచేతను, సందర్భితంబై, కూడుకున్నదై, భాగవతంబు
ను, భాగవతపురాణమును నున్ను. అనగా శుకసూక్తులచేత కూడిన
దిగనుక, శుకాచార్య సూక్తియుక్తమైన శ్రీభాగవతము వలెనే యున్న

దని భావము॥ కలకంఠీకలాపదీపితంబై] కలకంఠి, కోకిలల యొక్క కలాప

సమూహము చేతను, దీపితంబై, ~~ప్రకాశితమై~~ ఒప్పుచున్నదై, కలకంఠీకలాపదీపితంబై,

కలకంఠీకలాప, సమూహముచేతను దీపితంబై, కూడుకొన్నదై

స్త్రీసమూహం ~~ప్రకాశితంబై~~, రాజావరోధంబునను] నృపాంతఃపుర

అనగా బునను॥ కలకంఠీసమూహసంగతమైనదియై స్త్రీజనసంగతమైన రాజాం

తఃపురము వలెనే యున్నదని భావము॥

ప్రకాశితప్రవాళంబై] ప్రకాశిత, ఒప్పు ~~…~~ చేయబడిన ప్రవాళంబై,

చిగురుటాకులు కలిగినదై, పగడములు గలదైన సముద్రతీరంబునను] స

మోనిధికూలమును న్నా, అనగా ప్రకాశితప్రవాళములు గలిగి

నదైనందున సముద్రతీరము వలెనే యున్నదని భావము॥ సందృష్టశా

రికాజాలంబై] సందృష్ట, చూడబడుచూ వుండేటి, శారికా జా

లంబై, గోరువంకలు గలిగినదై, సాళువులు గలిగినదై, వేణీయంత్రంబు

ను] వల్లకీవిశేషము నన్నా, అనగా దృష్టిగోచరములైన శారికలు గలి

గినందున వేణీయంత్రంబును బురడించుచున్] వసంతము దేటుకొంచూ

వుండెను॥ అకాలంబునన్] అవసంతంబునన్॥

౧౫౦ చ॥ కలధిలముగ్ధభూసురుడొకానొకడా యనయధ్వరార్థమై

బలసినమేకపోతు మెడపగ్గము నంచి గయించి యింటి దుష్కెం

బలవు నయింటకైయరుగునప్పుడు కొందరు ధూర్తు లిచ్ఛలో

పలదలపోసి యుచ్ఛజము బాపదలంచిరి దుర్నయంబునన్॥

టీక॥ ~~కలధిలముగ్ధభూసురుడొకానొకడు~~ ఒకానొకడు] అనామధేయుడై

నటువంటి ముగ్ధభూసురుడు] ఏమియు తెలియని బ్రాహ్మణుడు॥ ఇంట భూ

మించుందు॥ కలడు] ఉండెను॥ ఆయన] ఆ బ్రాహ్మణుడు॥ అధ్వరార్థమై] యజ్ఞ

నిమిత్తమై॥ బలిసిన మేకపోతు మెడ] పుష్టియైన ఛాగకంఠము నందు॥ పగ్గము

నన్] త్రాటితోను॥ బిగియించి] అంటగట్టి॥ ఈదుష్కెంచుట] గుంజుకొంచు॥

అలవు నన్] సులువుచేతను॥ ఇంటికై] గృహానకై॥ అరుగ] పోగా॥ అప్పుడు] ఆ

సమయము నందు॥ కొందరు ధూర్తులు] కొందరు మోసగాండ్రు॥ ఇచ్ఛ] మన

సునకు వచ్చినట్లు॥ లోపల] తమలోను॥ తలపోసి] యోచించి॥ దుర్నయంబు

నన్] దుర్వృత్తిచేత॥ అంచ్ఛజము బాపన్] ఆ మేకపోతును వదిలింపను॥ తలం

చిరి] ఇచ్ఛయించిరి॥

౧౫౧ క॥ తలచి యొకడొకడు జనిలోకులు నవ్వన్ విప్రకుక్కగా నిపోయెదునే|

కుల శీలంబులు వరదం గలపితివికనేమి యని వికావికనగుచున్|

టీక॥ తలచి] యోచనజేసి॥ ఒకడొకడు జని] ఒకడొకడే దగ్గరికిపోయి॥ లోకులు

నవ్వన్] జనులు హాసింపగా॥ విప్ర] బాపడా॥ కుక్కగాని పోయెదు॥ శునకమును ప

ట్టుకపోయేవు॥ నీకుల శీలంబులు] నీవంశాచారములు॥ వరదం గలిపితివి]

యెట్లో మోశనముజేసితివి॥ ఇకనేమియని] ఇతఃపరమేమని॥ వికావికనగు

చున్] వికవికహాసింపుచున్నా, వికవికలు పకపకలని నవ్వులో ధ్వనిభేదము॥

౧౫౨ క॥ ఈగతి నందరు యజనచ్ఛాగము కుక్కరము జేసి చనుచుండంగా|

నాగరికమేదివిప్రుడు వేగిరము ననిలిచి గ్రాంతి వికలుండగుచున్|

టీక॥ ఈగతిన్] ఈప్రకారముగా॥ అందరు] చూచినవారంతా॥ యజనచ్ఛాగ

ము] యజ్ఞమేషమును॥ కుక్కరముజేసి] కుక్కను కావించి॥ చనుచుండగాన్]

పోతూవుండగా॥ ~~నాగరికమేది~~ వేగిరమున్] శీఘ్రముగా॥ నాగరికమేది] అనగరజనము

విడిచి, విప్రుఁడు] ఆబ్రాహ్మణుఁడు, నిలిచి] నిలవఁబడి, ~~ప్రాంతిని కేలుండగా చూచి~~ ప్రాం
తీయందున్నేనే సంశయముచేతను, వికలుండగుచున్] తెలివి దప్పినవాఁడై॥

౧౫౩ క॥ ఒకరిరువురు గారందరు। నకటా భాగ్యంబు కుక్కయని పల్కెడరే।
యికఁ బ్రమసి యేపి దెచ్చితి। తుకతుకననుడి నవ్వకుండు డురె తత్వజ్ఞుల్॥

టీక॥ ఒకరిరువురు గారు] ఒకరిద్దరు గారు, అందఱు] చూచినవారంతా, అకటా] అ
యొయ్యో, భాగంబు] మేకను, కుక్కయని] జాగిల ~~[illegible]~~ మని, పల్కెడరు] పల్కెదరు, ఏటి
కి] ఎందుకు, బ్రమసి] తెలివి దప్పి, ఏపి దెచ్చితి] కుక్కను తీసుకవస్తిని, తత్వజ్ఞులు]
తెలిసినవాండ్లు, ననుగని] నన్నుజూచి, తుకతుక] తుకతుకమని, నవ్వకుండు డు
రె] హసింపకుండా వుందురా, నవ్వనే నవ్వుదురు॥

౧౫౪ వ॥ అని విహరణస్థల దచ్ఛాగంబగు భాగంబు విడిచి విప్రుండు పూర్ణ
శరంబగు సరంబునకు స్నానార్థియై చనియె నప్పుడు ధూర్తులు
౧౫౫ ప్రహాస భాస సమానాననులగుచు నెండెంటుల కరంబు లప్పళించుచు నై
నియయ్యజంబు జంపుకొని భక్షించిరట్లు ప్రజ్ఞాకార్యధైర్యాది
గుణంబులు గలవారలు పరులకార్యంబులు విఘాతంబులు జేసి
స్వకార్యము ద్ధరింతురని మరియు చిరజీవి మేఘవర్ణునాలోకించి॥

టీక॥ అని విహరణస్థల దచ్ఛాగంబగు] అని, ఈప్రకారము యెంచి, విహరణ
స్థలత్, సంచారప్రదేశము గానాచరింపబడ్డటువంటి, అచ్ఛ, స్వచ్ఛము లై
న, అగంబగు, పర్వత వృక్షములు గలిగినటువంటి అర్ధాంతరము, అచ్ఛా
గంబగు, కల్పవృక్షస్థానము గలిగినటువంటి, భాగంబు] యజ్ఞార్థాజము
ను, విడిచి] వదలిపెట్టి, విప్రుండు] బ్రాహ్మణుడు, పూర్ణశరంబగు] పూర్ణ నిండిన

శరంబగు, జలముగలిగిన, సరంబునకు] కాసారమునకు, స్నానార్థియై చని
యె] మజ్జనము నకు పోయెను, అప్పుడు] ఆసమయమందు, ధూర్తులు] దు
ష్టులు, ప్రహాస భాస సమాననులగుచు] ప్రహాస, అతిశయమైన నవ్వు
చేతను, భాస సమాన ~~ప్రకాశింపచేయబడిన~~ ఒప్పుచుండె ఆననులగుచు, ముఖము
లుగలవారలగుచు, నెండెంటుల కరంబులప్పళించుచు మైని] ఒకరిచేతు
లొకరి చాయివేసి తట్టుకొని, అయ్యజంబు జంపుకొని] ఆమేకపోతు
ను వధించి, భక్షించిరి] భుజించిరి, అట్లు] ~~ప్రజ్ఞాకార్యధైర్యాదిగుణంబు
లుగలవారలు పరులకార్యంబులు విఘాతంబులుజేసి, స్వకార్యము
ద్ధరింతురని మరియు చిరజీవి మేఘవర్ణునాలోకించి, అట్లు~~, ఆప్రకారము
గాను, ప్రజ్ఞాకార్యధైర్యాదిగుణంబులుగలవారలు] ప్రజ్ఞా, సామర్థ్య
ము న్ను, కార్య, చేయతగ్గపనియు న్ను, ధైర్య, సాహసము న్ను, అది, మొద
లగు, గుణంబులు, గుణములు, కలవారలు, కలిగినవారలు, పరులకార్యం
బులు] పరుల, అన్యులయొక్క, కార్యంబులు, పనులను, విఘాతంబులు జే
సి] చెరిపి, స్వకార్యము] తన స్వప్రయోజనమును, ఉద్ధరింతురు] యెదవబ్బిం
తురు, అని] ఈప్రకారముపలికి, మరియు] వెండియు, చిరజీవి] చిరజీవియ
నేవాయసమంత్రి, మేఘవర్ణునాలోకించి] మేఘవర్ణుడనే వాయసరాజు
ను చూచి॥

౧౫౬ క॥ తనలావులు చిమ్మతకాం। కని కాయశరీరరక్తకణములు మే
సం। జినిశీవటాగ్రమునం దిడి। చనుడు పహాతిరహితభూమిజాతం
బులకున్॥

తీవలాన్పులు]

టీక॥ తన మంత్రియైన చిరజీవి యొక్క, లాంపులు, రెక్కలు, ఊరచి] పెరికి, మృతకాం
తనికాయిశరీరరక్తకణాములు] మృత, చచ్చినటువంటి, కాంతనికాయి,
వాంఛయున పుగుంపుల యొక్క, శరీర, దేహములయందుండేటి, రక్తకణాము
లు, క్షతజబిందువులు, మేనన్] నా శరీరమందున్, చినికి] చల్లి, వటాంగ్ర
మునందున్] మర్రిచెట్టుకైనయందు, ఇడి] ఉంచి, ఉపహతిరహిత భూ
మిజాతంబులకున్] ఉపహతిరహిత, ఉపద్రవములేని, భూమిజాతం
బులకున్, వృక్షములకు, చనుడు] పోండు॥

౧౫౨ క॥ అరిమర్దను పరిసంప్రా|ప్తరుడెంచున్ కైరవితరవిహతశేషరటు|
త్కరటు భృతికట భజింతున్|హరుడాపగవారి బోలె నాపగ
వారిన్॥

టీక॥ అరిమర్దను పరి] అరిమర్దనుడనే ఘూబరాజు యొక్క సైన్యము, పరిప్రా
ప్తుడ్] అర్ధరాత్రమందు, పరివేళననుటి, కైరవి] కైరవి తుషితరవి, కూడి, అ
రుదెంచున్] వచ్చును, అటు] తరావ్వత, హతశేష, చావగామిగిలినటువంటి
రటత్, అరుస్తూవుండేటి కరటభృతికి, కరట, కాకుల యొక్క, భృతికి, భర
ణముకైరకు, హరుడు] శివుడు, ఆపగవారిబోలెన్] గంగాజలమును నూ
వలెనున్, ఆపగవారిన్] ఆశత్రువులను, భజింతున్] సేవింతును, అనగా
అరిమర్దనుని సైన్యము మనలచంపేటందుకు పరిప్రాప్తుడైవచ్చును, వచ్చి
నప్పుడు హతశేషవాయసపంక్తికై శివుడు వేటనిల్లైత్రివిధా
వుంచుకున్నట్లు నేను పగవారిని శిరసావహించియుంటానని భావము॥

౧౫౩ వ॥ భజించి నీకార్యమార్యసమ్మతంబుగా నిర్వహింపం గలవా

130

డనని పలికిన మేఘవర్ణుండు లుంఛితగరుజ్జాలుగావించి, విస్రం
బగు కాకజరఠాస్రంబు జినికి యుచ్చిరజీవి న్యగ్రోధాగ్రక్రో
టరంబునం బెట్టించి సపరివారుండై నిరుపహతిస్థానంబున
కరిగెనా సమయంబున॥

టీక॥ నీకార్యము] నీపని, ఆర్యసమ్మతంబుగా] పెద్దలు మెచ్చేటట్టుగా, నిర్వహింపం
గలవాడను] చక్కచేయగలవాడను, అని పలికిన] అనిచెప్పగను, మేఘవర్ణుం డు]
వాయసరాజు, లుంఛితగరుజ్జాలుగావించి] లుంఛిత, పెరికివేయబడ్డటువం
టి, గరుజ్జాలుగావించి, రెక్కలగుంపు గలవానిగా జేసి, విస్రంబగు] పులిసినటు
యునట్టి కాకజరఠాస్రంబు] కాకి, వాయసములయొక్క, జరఠాస్రంబు, క
డుపునెత్తురు, చినికి] చల్లి, అచ్చిరజీవిన్] ఆ చిరజీవి యనే మంత్రిని, న్యగ్రో
ధాగ్రంబునన్] మర్రిచెట్టు విటాదపెట్టించి] ఉంపించి, సపరివారుండై]
పరిజనముతోకూడుకున్నవాడై, నిరుపహతిస్థానంబునకున్] ఉపద్రవము
లేని చోటికి, అరిగె] పోయెను, ఆసమయంబునన్] ఆకాలమందు॥

౧౫౪ చ॥ అరుణగభస్తిబింబము పరాద్రితిరోహితమరయ్యపన్నగా
భరణశిరోధిహాలహలభంగి నిరుత్సెరసేన్ శిరోధిద్యే
తరగతినంతగూబపరిగాఢము తేంధర భూజదుర్గమై
టరములనిర్గమించి వికటప్రకటానవము తెమురింపుచున్॥

టీక॥ అరుణగభస్తిబింబము] సూర్యమండలము, అపరాద్రి] పశ్చిమాచల
మందు, తిరోహితమయ్యెన్] అంతర్ధానమాయెను, పన్నగాభరణశిరో
ధిహాలహలభంగిన్] పన్నగాభరణ, సదాశివస్వామి యొక్క, శిరోధి, కం
ఠమందుండేటి, హాలహలభంగి, కాలకూటము వలెను, ఇరుల్] చీకట్లు

నైరసేన్యనిందెను. విరోధిభీకరగతిన్ విరోధి, శత్రువులకు, భీకర, భయంకరమైన, గతిన్, రీతిచేతను. అంతట అనంతరమందు. గాంబవతి, ఘూకసైన్యము. గాఢమహీధరభూజదుర్గకోటరములన్ గాఢ, దృఢమైనట్టివంటి, మహీధర, పర్వతములయందుండేటి, భూజ, వృక్షములయొక్క, దుర్గ, పొందనశక్యములైన, కోటరములతొఱ్ఱులనుంచి, నిర్గమించి, బయలువెళ్లి, వికటప్రకటాననములన్ వికట, వికారములుగాను, ప్రకట, కనుపించేటి, ఆననములు, ముఖములు. ముదింపుచున్ తిప్పుచూనున్న॥

౧౬౦ క॥ అరిమర్దనుడనుపబల। స్ఫురణాలోలూకములు ఘూకములువటక
రటాం। హరణేచ్ఛగదిలి బహుపా। దరణీరుహమాశ్రయించెతద్విట
పమునన్॥

టీక॥ అరిమర్దనుడనుపన్ అరిమర్దనుడనేగూబరాజు పంపగాను. బలస్ఫురణాలోలూకములు బలస్ఫురణా, వీర్యాతిశయముచేతను, ఉత్, ఉద్గమింపబడ్డటువంటి, లోకములు, భువనములు గలిగినట్టువంటి, ఉలూకములు, ఘూకములు. వటకరటాంహరణేచ్ఛన్ వట, న్యగ్రోధమందుండేటి, కరట, కాకులయొక్క, ఆహరణేచ్ఛ, గ్రహించవలెనని ఆశ చేతను కదిలిపోయి. బహుపాదరణీరుహము, మఱ్ఱిచెట్టును, ఆశ్రయించి, చేరి తద్విటపమునన్ ఆ వృక్షశాఖయందు॥

౧౬౧ క॥ కాకములు మెదలకున్నను। ఘూకంబులు కర్ణఘోరఘూత్కార
హతా। శాకులములగుచు గ్రమ్మరి। పోకకు నట్టూడుచున్నప్పుడు
భూజమునన్॥

టీక॥ కాకములు ధ్వాంక్షములు. మెదలకున్నను కదలకుండా వుండగాను. అనగా, కనుపడకపోగాను అనుట. ఘూకంబులు గూబలు. కర్ణఘోరఘూత్కారహతాశాకులములగుచున్ కర్ణ, చెవులకు, ఘోర, పరుషమువైన, ఘూత్కార, ఘూత్కారరవముచేతను, హత, ప్రతిధ్వనిపుట్టింపబడ్డటువంటి, ఆశాకులములు అగుచు, దిక్సముదాయములు గలిగినవగుచున్ గ్రమ్మరిపోకకున్ మరలిపోవడానకు. నట్టూడుచున్నప్పుడు తలుసూత్రున్నప్పుడు. భూజమునన్ చెట్టుమీదను॥

౧౬౨ క॥ మతివిదులకును చితమను। ద్యతనము సారంభుడయ్యున్ సాకృ
తకార్యస్థితి కడగనియునికిమహో। న్నతియనిమనువానతిచ్చినా
డట్లగుటన్॥

టీక॥ మతివిదులకున్ నీతిశాస్త్రజ్ఞులకు. అనుద్యతనము యత్నము చేయకునికి ఉచితము యుక్తము. సారంభుడయ్యున్ యత్నముచేసినవాడయినను, ఆకృతకార్యస్థితి కడగనియునికి అకృత, చేయబడినట్టువంటి, కార్యస్థితి, ఆ ప్రయోజనభాగము యొక్క, కడగనియునికి, కైసజూచియుండుట. మహోన్నతియని సర్వోత్తమమని. ~~మనువానతిచ్చినాడు~~ మనువు, మనుచక్రవర్తి ఆనతిచ్చినాడు, ఆజ్ఞాపించినాడు. అట్లగుటన్ అట్లైనందున. అనగా, జ్ఞానముగలపురుషుడు ఏదైనా ఒకకార్యము చేయడానకు యత్నము చేయకనేయుండవలె. యత్నముచేసినవెనుక ఆకార్యము కడదాకా జేసి దానిఫలము గనివిడువవలెగాని నడుమగా విడువరాదని మనువు చెప్పినాడని భావము॥

131

౧౬౩ క॥ అనితలచి నిలిచితివిన్ | పనిబడి చిరజీవి యేరుపడ నొకశబ్దం |

బొనరించిన క్రమ్మరి పరి | మునుమున్నె యత్తైలను చుట్టుముట్టంబడెన్ ||

టీక॥ అనితలచి] ఈలాగు రమ్మంచి తలచి; నిలిచితివిన్] ద్వ్యర్థముగానున్ నిలిచి యుండి; పనిబడి] అక్కరబట్టి; చిరజీవి] చిరజీవియనే వాయసమంత్రి; ఏరుపడ] వెలిగేటట్టుగాను; ఒకశబ్దంబొనరించినన్] ఒక కూంతగు ధ్వనిగా; పరి] ఘూకసైన్యము; క్రమ్మరి] వెనక్కు తిరిగి; మునుమున్నె] సేనాముఖము కనిన; అత్తైలను] ఆచెట్టుతొఱ్ఱను; చుట్టు] అంతటాను; ముట్టన్] తాకినట్టు; పట్టెన్] గ్రహించుకొనెను॥

౧౬౪ క॥ పట్టుకొని చంపనెంపన్ | కట్టాయత పడక నెలుగుగా ప్రన నతనిన్ |

ముట్టము వదలె నిజనిపతి | కట్టెదురం బెట్టి కౌశికంబులు నిలిచెన్॥

టీక॥ పట్టుకొని చంపన్] ~~[illegible]~~ గ్రహించుకొని వధించుటకున్నూ; ఎంపన్] కొట్టుటకున్నూ; కట్టాయత పడక] ప్రయత్నము సేయక; ఎలుగుగా ప్రన్] తెలుసుగనక; అతనిన్] ఆ చిరజీవిని; ముట్టము వదలె] బంధువువదలక; నిజనృపతి] తమ్మప్రభువు;
పతికట్టెదురంబెట్టి
